ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి

విశాలాంధ్ర-రాజాం : భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యందవ నారాయణరావు మాట్లాడుతూ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. ఆయన జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. జగ్జీవన్రాం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందరావు, బోసు, శంకరు, బుజ్జి, రవి, సునీల్, విజయ భాస్కర్ యేసు, బాల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం పట్టణం 8వ డివిజన్ లక్కపందిరి వీధి, శంకరమఠం, పత్తిపాటి వారి వీధి లలో తెలుగుదేశం బ్రాహ్మణ కమిటీ నాయకులు శుక్రవారం "సూపర్ సిక్స్ పథకాల ప్రచార" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి బ్రాహ్మణులపై దాడులు, హిందూ దేవాలయాలపై దాడులు మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటం ఇలా అన్ని విధాలుగా తీవ్రమైన అన్యాయం చేసిన వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు, రాష్ట్రం బాగుండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. అందుచేత సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెదేపా-జనసేన-బీజేపీ విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరి రామయ్యపంతులు, ద్వాదశి వేణు, వఝమాని సుభద్ర, వఝమాని శేఖర్, జంధ్యాల బుచ్చిబాబు, రాకేష్ శర్మ, సంబర సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యంతో పట్టుబడ్డ వ్యక్తికి రిమాండు

విశాలాంధ్ర-భోగాపురం: అక్రమ మద్యంతో పట్టుబడిన వ్యకికి జిల్లా ప్రత్యేక నాయాదికారి 15రోజులు రిమాండు విధించారని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.రవికుమార్ తెలిపారు. మండలంలో గూడెపు వలస గ్రామానికి చెందిన కొండపు రామునాయుడు తన యొక్క కిరాణా షాపు వద్ద అక్రమంగా 18 మద్యం విస్కీ సీసాలతో పోలీసులకు పట్టుబడినాడు. ఇదే వ్యక్తి గత నెలలో రెండుసార్లు అక్రమ మద్యంతో పట్టుబడినాడని, ఒకసారి 102 మద్యం సీసాలతో తో పట్టుపడినప్పుడు జ్యుడిసిఎల్ రిమాండ్ కు కూడా పంపడం జరిగినది. ఇది మూడవ నేరం కావున అతనిని కోర్టు నందు హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ మ్యాజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయాధికారి 15 రోజుల రిమాండ్ విధించారని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.రవికుమార్ తెలిపారు.

'జయహో బీసీ'



విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు విజయనగరం పట్టణం క్లస్టర్-8 తోటపాలెంలో "జయహో బిసి" కార్యక్రమం బీసీ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వైకాపా ప్రభుత్వంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, వారిపై జరుగుతున్న దాడులు వంటి విషయాలపై చర్చించి తెలుగుదేశం పార్టీ - జనసేన - బీజేపీ పార్టీలకు మద్దతుగా బిసిలందరూ నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుని గెలిపించాలని నాయకులందరూ కోరారు. కార్యక్రమంలో కంది మురళీనాయుడు, కోండ్రు శ్రీనివాసరావు, మాడిమి దేవేంద్రనాథ్, మనోహర్, కండువా ప్రకాష్, పేరిశెట్టి గోపి, కరణం సూర్యతేజ, చినబాబు, బోను కుమార్, గంద్రేటిసత్యనారాయణ, బీసీ కులవృత్తులవారు, బీసీ వర్గాల ప్రజలు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

కలగాడలో 30 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-జామి : మండలంలోని కలగాడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దాదాపు 30 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి కలగాడ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాయవరపు శ్రీను స్థానిక నేతలు చప్ప రామకృష్ణ, లెక్కల శంకర్ ఆధ్వర్యంలో వీరంతా శుక్రవారం లక్కవరపుకోటలోని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్వగృహానికి చేరుకున్నారు. ఆమె వీరిని పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీకు ఏ కష్టం వచ్చినా మీకు అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసేందుకు నిరంతరం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ లో చేరిన వారిలో బందారు శ్రీరాములు, దొండపర్తి అక్కులు, అప్పారావు, బోని సత్తిబాబు, చేవేటి రాధా కృష్ణ,తో పాటు,పలు దళిత కుటుంబాలు వున్నారు. ఈ కార్యక్రమంలో జామి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్రి రమణ, మాకిరెడ్డి శ్రీలక్ష్మి, కొటాన విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: పట్టణం లోని పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరుమల మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని ధార్మికవేత్త పెంటపాటి ముత్యాలరావు, పంచముఖ హనుమాన్ దేవాలయం కమిటీ ప్రతినిధి పెంటపాటి కామరాజు తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఈ మెగా వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం లో న్యూరో స్పెషలిస్ట్, గుండెకు సంబంధించి కార్డియాలజీ, పంటి సమస్యలకు సంబంధించిన ప్రత్యేక వైద్యులు, సాధారణ వైద్య నిపుణులు హాజరై ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. వయో శ్రేష్ఠులు, పెన్షనర్లు, పేద, మధ్యతరగతి వర్గాల వారు ఈ మెగా వైద్య శిబిరానికి విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కందాల సాయి బాబా, కె.నారాయణరావు, తిరుమల ఆసుపత్రి ఉద్యోగులు సత్తిబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

మంచి పాలన అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపించండి...

ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, మాజీ ఎమ్మెల్యే హైమావతి పిలుపు



విశాలాంధ్ర-శృంగవరపుకోట: అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపించండని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కడుబండి, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి గెలుపును ఆకాంక్షిస్తూ ఎస్.కోట పట్టణంలోని శ్రీనివాస కాలనీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్సీ రవిబాబు, మాజీ ఎమ్మెల్యే హైమావతి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, అవినీతి రహిత పాలన ఒక జగనన్న పాలలోనే సాధ్యం అయ్యిందన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. దేశంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ ఐదు సంవత్సరాలు మంచి జరిగిందనిపిస్తేనే ఓటు వేయండి అనే దమ్ము ధైర్యం ఉన్న నాయకుడు ఒక్క జగన్మోహన్ రెడ్డేనని స్పష్టం చేశారు. అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండిని, విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ 58 నెలల పాలనలో ఎస్.కోట నియోజకవర్గ మహిళలు, రైతులు బ్యాంకు ఖాతాల్లో రూ.1400 కోట్లు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా జమ అయ్యాయన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇళ్ల వద్ద పింఛన్లు అందకుండా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అడ్డుకున్నారని, కూటమి అభ్యర్థులకు బుద్ధిచెప్పాలని హితవుపలికారు. అనంతరం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు.

- 50 కుటుంబాలు వైసీపీలో చేరిక..

స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు మోపాడ కుమార్, పొలమరశెట్టి రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరగా వారికి ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రవిబాబు, మాజీ ఎమ్మెల్యే హైమావతి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పులవెలమ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, జీసీసీ ఛైర్మన్ స్వాతిరాణి, రాష్ట్ర డైరెక్టర్లు వాకాడ రాంబాబు, సోమేశ్వరి, వైస్ ఎంపీపీ షినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, పుణ్యగిరి ట్రస్టు బోర్డు ఛైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, కృష్ణాపురం సర్పంచ్ యామినీదేవి, జీసీఎస్ మండల ఇంచార్జి వాకాడ సతీష్, వసి సర్పంచ్ బంగారునాయుడు, నాయకులు పెనగంటి జగదీష్, మోపాడ ఈశ్వర అప్పలనాయుడు, పార్వతి, భారతి, మోపాడ కోటి, సీతంపేట అప్పలసత్తి, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

2200 లీటర్ల పులిసిన బెల్లం వూటలు ధ్వంసం

విశాలాంధ్ర-బొబ్బిలి: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ బివి మురళీధర్ ఆధ్వర్యంలో సిబ్బంధితో కలిసి రామభద్రపురం మండలం, కరిందొరవలస గ్రామం లో జరిపిన దాడులలో 2200 లీటర్లు పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసినట్లు విలేకరులకు తెలిపారు. 10 లీటర్లు నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు ఎస్ వి రామారావు, ఎల్.తిరుపతి రావు, ఈసిఎస్ సిబ్బంది బి. ఆదినారాయణ, ఇంటిలి జెంట్ సిబ్బంది రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మహిళా మేలుకో" కార్యక్రమం



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం 20, 40, 41, 47వ డివిజన్ లలో "మహిళా మేలుకో" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సభ్యులు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు, తరువాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని తెలిపారు, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిం దని విమర్శించారు. అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్నిరంగాలలో ముందుకు నడి పించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు, విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు కి మీరంతా మద్దతు తెలిపి సైకిల్ గుర్తు పై ఓటువేసి గెలిపించాలని మహిళలందరికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళా సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి, కంది శమంతకమణి, సుంకరి సునీత, సియ్యాదూల ఝాన్సీ, మరిపిన పద్మలత, చింతల వీరలక్ష్మి, అచ్చియమ్మ, పైడిరాజు పాల్గొన్నారు.

'గేదెల సత్తిబాబుకి డాక్టరేట్'



విశాలాంధ్ర-శృంగవరపుకోట: విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం పోతనాపల్లి గ్రామానికి చెందిన గేదెల పోతయ్య, దేవుడమ్మల కుమారుడు గేదెల సత్తిబాబుకి ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం నందు సోషల్ వర్క్ విభాగంలో ఉత్తరాంధ్రప్రదేశ్లో గల అంగవైకల్యం కలిగిన వారికి వృత్తివిద్యా శిక్షణ అనే అంశంపై ప్రొఫెసర్ టి.శోభశ్రీ పర్యవేక్షణలో పరిశోధన చేసి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం డాక్టరేట్ తీసుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం జేమ్స్ స్టీఫెన్, ఎస్.కోట పట్టణానికి చెందిన శ్రీ వివేకా నంద కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ఆర్ కే ప్రసాద్ పాల్గొన్నారు. ఎస్.కోట పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సత్తిబాబుకి పీహెచ్డీలో డాక్టరేట్ రావడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఎందుకంటే ఇతను నిరుపేద ఎరుకలి కుటుంబంలో జన్మించి కటిక పేదరికం ఎదుర్కొంటూ కష్టపడి బాగా చదువుకొని మంచి గుర్తింపును, పీహెచ్డీ పూర్తిచేసి డాక్టరేట్ పొందినందుకు గాను అందరూ అభినంది స్తున్నారు. ఇతడు విద్యతో పాటు పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేసేవారని, అలాగే సత్తిబాబు వివేకానంద కళాశాలలో ఎక్కువ కాలం అధ్యాపకుడిగా పనిచేశారు. నా ఈ విజయం వెనుక నా తల్లిదండ్రుల శ్రమ ఎంతో ఉందని అన్నారు. నా తల్లిదండ్రుల కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూసి బాగా చదువుకొని ఏ రోజుకైనా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పట్టుదలతో ముందుకు వెళ్లానని సత్తిబాబు వ్యాఖ్యానించారు. ఇదిలావుండగా తల్లిదండ్రులు వృత్తి రీత్యా తట్టలు బుట్టలు అల్లుతూ ఉంటారని, నాకు శ్రీ వివేకానంద కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ ఆర్ కే ప్రసాద్ ఎంతగానో సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. సత్తిబాబు ప్రస్తుతం విశాఖపట్నంలో ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో సైకియాట్రి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారు.

మండల టీడీపీ నేతలను కలుస్తున్న కిమిడి కళా వెంకటరావు

గర్భాంలో ఎన్నికలు ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు శుక్రవారం నాడు లాంచనంగా ఎన్నికలు ప్రచారాన్ని ప్రారంభించి ముఖ్య నేతలును కలుస్తున్నారు. కళా వెంకటరావుకు పార్టీ అధిష్టానం చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ ను కేటాయించిన తర్వాత ఇదే మొదటసారి మెరకముడిదాం మండలంలో గల గర్భం రావటం. మాజీ మండలాధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు స్వగృహంలో మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులను కళా వెంకటరావు, సన్యాసినాయుడు ద్వారా పరిచయం చేసుకున్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటినుండే కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలని మండల, గ్రామస్థాయి నేతలుకు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. అనంతరం వైసీపీ సీనియర్ నాయకుడు కోట్ల మోతి నాయుడు ను మెరకముడిదాం మండల పరిషత్ మాజీ మండలాధ్యక్షులు స్వర్గీయ తాడ్డి కృష్ణారావు కుమారుడు తాడ్డి చంద్రశేఖర్ ను తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కళా వెంకటరావు కలిశారు.వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాలని, భవిష్యత్తు చూసుకునే భాద్యత నాది అని చంద్రకు, కళా వెంకటరావు భరోసా ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు సమాచారం. అందుకు తాడ్డి చంద్ర శేఖర్ అంగీకరించటంతో ఇక ముహూర్తం చూసుకొని తెలుగుదేశం పార్టీలో చేరటమే తరువాయి అని ఇరువురు వర్గీయులు అంటున్నారు. అనంతరం బైరీపురంలో జరుగుతున్న దైవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రామ్ మల్లిక్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డే సన్యాసినాయుడు,జనసేన నాయకులు విజినిగిరి శ్రీనివాస రావు, రౌతు కృష్ణ వేణి నాయుడు, తెలుగుదేశం పార్టీ మెరకముడిదాం, గరివిడి మండల నాయకులు సుబ్బరాజు, సారిక సురేష్, పైల బాలరామ్ తదితరులు పాల్గొన్నారు.

మిమ్స్ హెచ్ ఆర్ మేనేజర్ ఇంటిని ముట్టడించిన ఉద్యోగులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మిమ్స్ ఉద్యోగులు ఆ సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు ఇంటిని శుక్రవారం ముట్టడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలోని హెచ్ఆర్ శ్రీనివాసరావు ఇంటికి మిమ్స్ ఉద్యోగులు ఉదయం 7.30 సమయంలో పెద్ద ఎత్తున చేరుకుని దిగ్బంధించారు. ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాత ఒప్పంద పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసరావుపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పాటు తీవ్రస్థాయిలో శాపనార్థాలు పెట్టారు. దీంతో జనరల్ మేనేజర్ శ్రీనివాసరావుతో పాటు కుటుంబ సభ్యులు ఇంటిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వందలాది మంది ఉద్యోగులు ఇంటిని చుట్టుముట్టడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఉద్యోగులు సుమారు మూడున్నర గంటలు ఇంటిని చుట్టుముట్టారు. అలాగే విధులకు హాజరవుతున్న అదే గ్రామానికి చెందిన ఇద్దరు మిమ్స్ ఉద్యోగుల ఇళ్లను కూడా ముట్టడించి నిర్బంధించారు. విషయం తెలుసుకున్న భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు రామ గణేష్, కృష్ణమూర్తి, హరిబాబునాయుడు, సన్యాసి నాయుడు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి అదుపు తప్పకుండా చర్యలు చేపట్టారు. జరజాపుపేటలో హెచ్ ఆర్ శ్రీనివాసరావుతో పాటు రాజారావు, శ్రీనివాసరావు అనే ఉద్యోగులపై విజయనగరం పట్టణ పరిధి వైఎస్ఆర్ నగర్ కు చెందిన మరో ఉద్యోగి తిరుపతినాయుడుపై ఉద్యోగులు దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు యాజమాన్యం ప్రతినిధులు తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతా : గొంప



విశాలాంధ్ర-వేపాడ: స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని ఎస్.కోట నియోజకవర్గ టిడిపి యువనేత గొంప కృష్ణ అన్నారు.మండలంలోని వావిలపాడు పంచాయతీ సంజీవమెట్ట,కడకొండ గ్రామాలతో పాటుగా వీలుపర్తి పంచాయతీ చామలాదేవి అగ్రహారం, నల్లబిల్లి,చిన గుడిపాల గ్రామాల్లో శుక్రవారం ఆయన సతీమణితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధిష్టానం తనను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనను నమ్ముకున్న అభిమానులు,కార్యకర్తలు,ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా ఎస్.కోట నియోజకవర్గం నుండి స్వతంత్రంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తన గెలుపుకు ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్.కోట నియోజకవర్గం నుండి తాను ఎమ్మెల్యేగా గెలిస్తే భవిష్యత్తులో టిడిపితో కలిసి నడుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో ఆయన టిడిపి మేనిఫెస్టోలో హామీలను ప్రజలకు విపులంగా వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.వచ్చే ఎన్నికల్లో తనను ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. అహర్నిశలు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని,ఎవరికి ఏ కష్టం వచ్చినా తన ఇంటి తలుపులు తెరుచుకుని ఉంటాయని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వేపాడ తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు,జామి మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

వివక్షత లేని స్వేచ్ఛ సమాజాన్ని సాధిద్దాం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: దళిత బహుజన శ్రామిక యూ,నియన్ ఆధ్వర్యంలో 117వ బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా తన జీవితాన్ని ప్రజా సంక్షేమానికి అంకితం చేసిన మహనీయుడు బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. అంటరానితనం అనే వివక్షతను బాల్య దశలోనే ఎదుర్కొనీ వివక్షత లేని స్వేచ్ఛ సమాసం కావాలని పోరాడారు. క్విట్ ఇండియా ఉద్యమంలో శాసన ఉల్లంఘనోద్యమంలో పాల్గొని అరెస్ట అయి, జైలు జీవితాన్ని గడిపిన దేశభక్తుడు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయము సహకార పరిశ్రమలు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖలో పార్లమెంటరీ కార్యదర్శిగా నియమితులవడమే కాకుండా కార్మిక శాఖ మంత్రిగా రక్షణ శాఖ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను చేపట్టారు హరిత విప్లవాన్ని ప్రోత్సహించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేసి పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆహార ధాన్యాలు చేరేలా కృషి చేశాడు రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి అనేక రక్షణ చర్యలను ప్రతిపాదించి సమాజంలో వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ల రూపకల్పనచేసి ప్రభుత్వ ఉద్యోగాలు శాసనసభ లలో రిజర్వుడు స్థానాలను కేటాయించేందుకు పోరాడారు. కుల వివక్షత వలననే ప్రధానమంత్రిగా కాలేక, ఉప ప్రధానిగా మిగిలిపోయారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయి ఈశ్వరరావు అధ్యక్షత వహించగా, మాజీ ఎం.ఆర్ పి.ఎస్.జిల్లా అధ్యక్షులు జి సుందర్రావు, దళిత నాయకులు నక్కిడాపు పైడిరాజు, యు.రాము నాయకురాలు దళిత స్త్రీ సమాఖ్య పి.సత్యవతి, డొమెస్టిక్ వర్కర్స్ కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, ఎస్.పార్వతి,ఎస్సీ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు ఎమ్.సూర్యచంద్ర,రాయి మహేష్, చీపురపల్లి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు యంధవ పోలయ్య తదితరులు పాల్గొని ప్రసంగించగా, బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాల సాధన లో భాగంగా రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ బునారు.

సత్య డిగ్రీ , పీజీ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: తోటపాలెం వద్ద ఉన్న సత్యా కళాశాలలో మన దేశ ఉప ప్రధాన మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఎంతో అంకితభావంతో పనిచేసి దేశానికి ఎంతో సేవలందించారన్నారు. ఒక వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరో వైపు సామాజిక సమానత్వం కోసం పాటుపడిన అలుపెరగని యోధుడు అని, కుల సమస్య తో సహా దేశం లో అనేక సమస్యలు పరిష్కారం కావాలంటే దేశానికి స్వాతంత్రం రావాలని ఆశించిన వ్యక్తి అని అన్నారు. స్వాతంత్రం అనంతరం దళితుల హక్కులను కాపాడడానికి ఎంతగానో కృషి చేశారని, ఈయన జన్మదినం ను సమతా దివస్ గా జరుపుకుంటారని, ఇటువంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరపు నాయుడు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, ఎన్ సి సి కేడెట్స్ పాల్గొన్నారు.

సీతం లో బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల లో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వీ రామమూర్తి ప్రసంగిస్తూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, అంటరానితనం నిషేధం, జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతా వాది అని తెలిపారు అలాగే విద్యార్థి దశ లో నే ఆయన అంటరానితనం వల్ల చదువు కోసం ఇబ్బంది పడిన సందర్భం నుంచి దేశానికి ఒక ప్రధాని దళిత బంధువు గా ఎదిగిన తీరు స్ఫూర్తిదాయక మని తెలియజేసారు.సత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ్ మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన కృషి మరియు స్వాతంత్ర్య ఉద్యమంలో సమరయోధుడు గా పాల్గొన్న అంశాల ను దేశ రక్షణశాఖ మంత్రిగా పాకిస్తాన్ తో యుద్ధం సమయంలో సియాచిన్ పర్వత శ్రేణుల్లో ఆయన స్వయంగా భారత సైనికులతో తోడుగా ఉన్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో ఆయన పోరాట పటిమ కోసం అతని జీవితంలో ముఖ్యమైన విషయాలను విద్యార్థులు కి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయు లు , విద్యార్థులు, కళాశాల యాజమాన్యం నివాళులు అర్పించారు.

వైసీపీ గెలుపునకు అంతా కష్టపడి పనిచెయ్యండి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: 'మేమంతా సిద్ధం" ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య ఆదేశాలు మేరకు మండల యువ జన విభాగం అధ్యక్షులు దత్తి చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం రాజుల రామచంద్రపురం, ఎస్ చింతలవలస గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కంది తిరుపతినాయుడు, వైసీపీ నాయకులు పోతల శంకరరావు, బేత రవి తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
STC 0004998/2023

Between:
M/s. Baba Flex, Rep. by Managing Partner Sri Yalla Chinna Rao ...Complainant
And
Nadupuru Mahesh ...Accused

NOTICE

To,
Accused: Nadupuru Mahesh,
Duing business at D.No.15-05-17, Sivalayam Veedhi, Visakhapatnam.
Now residing at: D.No.164, Veedhi No. A12, Gowd Veedhi, Vizianagaram-535002.

Whereas the above named complainant has instituted a complaint U/S 138 & 142 of N.I. Act against you for the petition claim, you are hereby summoned to appear in the Court in person or by a Pleader duly instructed and able to answer all material question relating to the complaint or who shall be accompanied by some person able to answer all such questions on the **29-04-2024** at **10:30 A.M.** in the forenoon to answer the claim and at the day fixed for your appearance in default of your appearance on that day and hour before mentioned the complaint will be heard and determined in your absence.

S.S. MOHANA RAO & K.I.G. PRASUNAMBA
Advocates
Visakhapatnam, **Cell: 9848597546**

శ్రీ రామాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: పురపాలక సంఘం గొల్లపల్లిలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు తల్లిదండ్రులు జ్ఞాపకార్ధంగా నూతనంగా నిర్మించిన శ్రీ రామాలయ ప్రతిష్ట మహోత్సవాలు గొల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మరియు గొల్లపల్లి ప్రజలు ఆహ్వానం వరకు ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుదులు హాజరయ్యారు. అనంతరం శ్రీ సీతారాములు వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.

సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-విజయనగరం: టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీ కే ఎం) విడుదల చేసింది. ఎ -ఎస్ యువీ విభాగంలోకి కంపెనీ రీ-ఎంట్రీని గుర్తుచేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు సాంకేతికతలను కలిగి ఉందని టీకేఎం ప్రతినిధి చెప్పారు. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ 1.0 లీ టర్బో, 1.2 లీ పెట్రోల్ ఈ-సీ ఎన్ జీ ఎంపికలలో అందుబాటులో ఉందన్నారు. 1.0 టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌లో అందుబాటులో ఉందన్నారు. తద్వారా పవర్ పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్‌లకు వైవిధ్యమైన ఎంపికను అందిస్తుంది. 1.2 లీ పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్ (ఐజీఎస్)లో వస్తుంది. 1.2 లీ ఈ- సీ ఎన్ జీ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తుందన్నారు. కార్యక్రమానికి హాజరైన టొయోటా కిర్లోస్కర్ మోటర్ యొక్క ఎండి టొయోటా మోటర్ కార్పొరేషన్ (టీ ఎం సీ రీజినల్ హెడ్ మసకాజు యోషిమురా మాట్లాడుతూ, " భారతీయ మార్కెట్ ఎల్లప్పుడూ తమకు చాలా ముఖ్యమైనదన్నారు. కొత్త ఆవిష్కరణ పై టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, "పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ పవర్ ప్యాక్డ్ పనితీరు, అత్యుత్తమ శ్రేణి ఇంధన సామర్థ్యం మరియు అద్భుతమైన బాహ్య రూపాన్ని మిళితం చేసిందన్నారు. 6 ఎయిర్‌బ్యాగ్‌లతో కూడిన భద్రతా ఫీచర్లు, హిల్ హెరాల్డ్ అసిస్ట్‌తో వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్ %ు% ఇతర అధునాతన ఫీచర్‌లతో పాటు రోల్ ఓవర్ మిటిగేషన్ సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తాయి" అని అన్నారు.

బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలుగా ఆదిలక్ష్మి

విశాలాంధ్ర-జామి: భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షు రాలిగా జామికి చెందిన రాయవరపు ఆదిలక్ష్మిని పార్టీ అధిష్టానం నియమించింది. శుక్రవారం ఎస్ కోట నియోజకవర్గంలోని ఐదు మండలాలకు పార్టీ అధ్యక్షులును నియమించిన అధిష్టానం అందులో భాగంగా జామి మండలానికి కూడా నియమించింది. గత కొంతకాలంగా ఆదిలక్ష్మి బీజేపీ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు. కొప్పల వెలమ అధికంగా ప్రభావితమైన మండలంలో అదే కులానికి చెందిన ఆదిలక్ష్మిని నియమించడం పార్టీకి శుభసూచకమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆదిలక్ష్మి బిజెపి తరఫున ఉమ్మడి అభ్యర్థి కోళ్ల లలిత కుమారితో పార్టీ ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆదిలక్ష్మిని నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-విజయనగరం: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఆయన 117వ జన్మదినం సందర్భంగా, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇతర అధికారులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహ విద్యార్థులు మాట్లాడుతూ, జగ్జీవన్ జాతికి చేసిన సేవలను శ్లాఘించి, జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, సాంఘిక సంక్షేమశాఖ డిడి రామానందం, సంక్షేమాధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో సామాజిక న్యాయం కరువు

విశాలాంధ్ర-గజపతినగరం : వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం కరువైందని గజపతి నగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు శుక్రవారం మండలంలో కొత్త శ్రీ రంగరాజపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో మహిళలు అడుగడుగునా హారతుల తో స్వాగతం పలికారు ఎన్ డి ఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయకర్త మర్రపు సురేష్ మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్ పి వి వి గోపాల రాజు గంట్యాడ శ్రీదేవి లంక సత్యనారాయణ జి గోవిందరావు పిన్నింటి లక్ష్మనాయుడు మరియు బిజెపి నాయకులు దుర్గాప్రసాద్ మండపాక భారతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా గోకాడ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వల్లంపూడి గ్రామానికీ చెందిన గోకాడ మహేష్ ను బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా గురువారం నియమించారు. గతంలో వేపాడ మండల బీజేపీ అధ్యక్షుడుగా పార్టీకీ విశేష సేవలందించిన మహేష్ పనితనాన్ని గుర్తించిన పార్టీ అధిష్టానం తాజాగా జిల్లా కార్యవర్గ సభ్యుడుగా పదవీ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా గోకాడ మహేష్ మాట్లడుతూ బీజేపీలో సముచిత స్థానం కల్పించడానికి సహకరించిన విశాఖ జిల్లా బీజేపీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దానేష్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సి.హెచ్ ఆర్కే ప్రసాద్,మహిళా ఉపాధ్యక్షురాలు చొక్కాకుల జగదీశ్వరి,ఎస్.కోట కన్వీనర్ ఎలమంచిలి ప్రసాద్,కో-కన్వీనర్ సి.హెచ్ అప్పారావు తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఎండలతో జరా జాగ్రత్త

విశాలాంధ్ర-భోగాపురం: ఎండలు రోజురోజుకీ పెరుగుతున్న క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు ఎలాంటి రక్షణ లేకుండా వెళ్లవద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆహారం విషయంలోనూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగలకుండా ప్రకృతి ప్రసాదించిన కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు ,బార్లీ, మంచి నీళ్ల త్రాగాలని సూచించారు. సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఎండలు ఉన్నప్పుడు రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ బారిన పడే ప్రమాదముందని అన్నారు. ఎక్కువ ఎండలో తిరిగి వడదెబ్బ తగిలితే శరీరంలో నియంత్రణ వ్యవస్థ దెబ్బతింటుందని, దాని వల్ల శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. అది కొన్నిసార్లు ప్రాణాపాయంగా మారే ప్రమాదం ఉందని వైద్యులు చెప్తున్నారు. చిన్నపిల్లలు ముఖ్యంగా ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు, 60 ఏళ్ల పైబడిన వారు, గర్భిణులు ఎండకాలంలో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువని అన్నారు. ఎక్కువగా శరీరక శ్రమ చేసే కూలీలు, క్రీడాకారులు అలాగే దీర్ఘకా లిక వ్యాధులతో బాధపడేవారు, వ్యాయమాలు ఎక్కువగా చేసేవారు తగినంత నీరు తాగుతూ ఉండాలి. లేదంటే కిడ్నీలు, లివర్ దెబ్బతినే ప్రమాదం ఉంది. నీటిని అధికంగా తీసుకోవడంతో పాటు తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ఎండల్లో ఎక్కువగా తిరగక్కుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదు.

కూటమి అభ్యర్థిని గెలిపించాలి

ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బంగార్రాజు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి, జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి లోకం మాధవిని గెలిపించాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు పిలుపునిచ్చారు. నెల్లిమర్ల మండలం వల్లూరు, ఒమ్మి, మల్యాడ, తమ్మాపురం పంచాయతీల్లో శుక్రవారం కూటమి అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచక పాలనను ఓటర్లకు వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను మాధవి, బంగార్రాజు వివరించారు. కార్యక్రమంలో ఇచ్చాపురం నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, కడగల ఆనంద్ కుమార్, రాజప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న కొలదీ... జగన్ కు వెన్నులో ఒణుకు

టీడీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రుమురళీ

విశాలాంధ్ర-వంగర: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ కు ఒణుకు మొదలైందనీ తేదేపా రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రుమురళీ అన్నారు. శుక్రవారం ఆయన మాజీ ఏఎం సీమాజీ చైర్మెన్, మాజీ ఎంపీపీ,పార్టీ పార్టీ మాజీ అధ్యక్షులుపైలవెంకట రమణ ఇంటికి వెల్లారు.ఆయన, అనుచర గనంతో కొంత సేపు చర్చలు జరిపినట్లు తెలిసింది. అనంతరం తలగాం గ్రామంలో కోండ్రు మురళీ మోహన్,పైలవెంకట రమణలు ఎన్నికల ప్రచారంలో ఓటర్లను కలిశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక,అక్రమ,తదితర వాటిపై ఓటర్లకు వివరిస్తూ, జగన్ రెడ్డి చేసిన అక్రమ పాలన తదితర వాటిని వివమోహన్ రెడ్డి కి ఒణుకు మొదలైందని కోండ్రు మురళీ మోహన్ అన్నారు.రాష్ట్ర ప్రజలను మోసం చేసినందు నే ఈ ఎన్నికల్లో ఇంటికి వెళ్ళటం తప్పదన్నారు. చంద్రబాబు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్,బీసీ డిక్లరేషన్ లపై ప్రజలకువివరించారు. ప్రజల ఆశీర్వాదం తీసుకొని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిచ్చిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీ లపై దాడులు, దౌర్జన్యాలు తీవ్రమయ్యాయని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో బీసీలు బిక్కు బిక్కు మంటూ బ్రతికే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. ఇలాంటి దుర్మార్గపు పాలన వల్ల జగన్ కు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వెన్నులో వణుకు మొదలైందన్నారు.జగన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం కరువైందన్నారు. అంబేద్కర్ ఆశయాల మేరకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. బీసీల సాధికారత తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యం అని అన్నారు. సీఎం జగన్ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ,స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, విదేశీ విద్య లాంటి పథకాలు రద్దు చేసి విద్యార్థులను చదువులకు దూరం చేశారనిమండిపడ్డారు.జగన్ రెడ్డి హయాంలో అత్యధికంగా నష్టపోయింది బీసీలు మాత్రమేనన్నారు. బీసీలు ఆక్రందనలు పెడుతుంటే జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారనీ, బీసీలు ఆక్రందనలు విని పరవశించే జగన్ కి అధికారంలో ఉండే అర్హతలేదున్నారు. వివరిస్తూ ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు.రాష్ట్రంలో అధిక ధరలు, పన్నులు, ఛార్జీలు, మోత,అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై ప్రభుత్వం రూ.8 లక్షల భారం మోపారనిధ్వాజమెత్తారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి 10రూపాయలు ఇచ్చి వందదోచుకొంటున్నాడన్నారు. డ్రైవర్ లకు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్, పోలిస్ జరిమానాలు, గ్రీన్ టాక్స్, మద్యం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తూ మోసం చరూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్, పోలిస్ జరిమానాలు, గ్రీన్ టాక్స్, మద్యం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తూ మోసం చేస్తున్నాడని అన్నారు.కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులరైజ్ చేస్తానన్న హామీపై మాట తప్పారన్నారు.సి.పి.ఎస్ రద్దుపై మాట తప్పారని మండిపడ్డారు. ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి ఇస్తానన్న హామీపై మాట తప్పారని,అన్న క్యాంటీన్లు కొనసాగిస్తామన్న హామీపై మాట తప్పారని, రైతు భరోసా రూ.13,500 ఇస్తానని దాన్ని రూ.7,500 లకే కుదించారన్నానీ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎంసీ చైర్మెన్ పైలవెంకట రమణ, పిన్నింటి మోహన్ రావు, లచ్చుభుక్త కృష్ణ మూర్తి, బెజ్జిపురపు త్రినాథ,బెజ్జి పురపు రవి,మజ్జి గణపతి, లెంకసింహాలు,అప్పలనాయుడు,తదితర నియోజక వర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బంగార్రాజు పిలుపు-మాధవమ్మ గెలుపు

నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం క్యాడర్ లో జోష్

ఇద్దరి కలయికతో నెల్లిమర్ల నియోజకవర్గంలో నూతనోత్సాహం

విశాలాంధ్ర-నెల్లిమర్ల రూరల్: నెల్లిమర్ల మండలం లోని వల్లూరు, మల్యాడ, ఒమ్మి గ్రామ పంచాయతీలలో నియోజకవర్గ ఎన్డిఏ కూటమి అభ్యర్థి లోకం మాధవి, నెల్లిమర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కర్రోతు బంగారు రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి లోకం మాధవి మాట్లాడుతూ మల్యాడ గ్రామ పంచాయతీలో ఈ ఊరి రాములవారికి తనకి ఏదో విడదీయరాని సంబంధం ఉందని, ఆ శ్రీరాముల వారి వలనే మల్యాడ గ్రామస్తులతో మమేకమయ్యానని, ఇప్పుడు ఈ మల్యాడ గ్రామంలోనే తన తమ్ముడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బంగారు రాజుతో మళ్ళీ కలసి ఈ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నానని, విజయం తథ్యం అని తెలియజేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్లగా సైకో పాలన నడిచిందని, సంక్షేమం అనే పేరుతో ప్రజలని మభ్యపెట్టాడని మద్య పాన నిషేధం అని మద్యం ధరలు పెంచి కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. అనంతరం తెలుగుదేశం ఇంచార్జి కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ కులాలకి మతాలకి అతీతంగా అందరూ కలసి కట్టుగా పనిచేసి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి లోకం మాధవని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు, ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ గారు , రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు గారు ,నెల్లిమర్ల మాజీ ఎంపీపీ సువ్వాడ వనజాక్షి గారు , విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణి రాజు గారు, పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గేదెల రాజా రావు,ఎంపీటీసీ లెంక సన్యాసి రావు గారు, జగన్నాథం గారు, పొట్నూరు లక్షన్, పల్లె రెడ్డి నారాయణ రావు, ధనాన రమ్మూర్తి, చందక గోవింద్, అంబాల మురళి తమ్మాపురం పంచాయతీ నుండి గురన రామారవు, రావల్ల సూర్యనారాయణ, ముడి సూర్యనారాయణ, రావాళ్ళ కృష్ణ, రావల్ల రమణ జనసేన నాయకులు నెల్లిమర్ల మండలం కోఆర్డినేటర్ కరుమజ్జి గోవింద్, పతివాడ అచ్చిం నాయుడు, ఎం ఎం కే నాయుడు, నల్లి శేఖర్ గారు,మరియు తదితర నాయకులు జనసైనికులు, తెలుగుదేశం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న నాయకత్వంలో మరలా వైసీపీ అధికారం చేజిక్కించుకోవటం తథ్యం..

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్సీపీ అధికారం చేజిక్కించుకోవటం తథ్యమని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు అన్నారు. ఎస్.కోట నియోజకవర్గ కేంద్రంలో గల ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కుంభా రవిబాబు మాట్లాడుతూ ఎస్.కోట నియోజకవర్గ ప్రజలు ఎంతో మంచివారని కొనియాడారు. ఇక సీఎం జగనన్న నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని గుర్తు చేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో 32,774 ప్రభుత్వ పాఠశాలలను రూ.14,727కోట్లతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం ఒక చరిత్ర అని స్పష్టం చేశారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణ పేద వర్గాలు అభివృద్ధి చెందేందుకు విద్యే ప్రధాన ఆయుధం అని సీఎం గుర్తించి పాఠశాలలో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్రంలో గల 1.62లక్షల కుటుంబాలకు ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశ పెట్టి అమలు చేయడం ఒక అద్భుతమన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ఇంటింటికి అందిస్తున్నదని, గత చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు ద్వారా దోపిడీ జరిగిందని వెల్లడించారు. ఎన్నికల కమిషన్ ద్వారా చంద్రబాబు వాలంటీర్లను నిలుపుదల చేయించి వృద్ధులు, వికలాంగులు, వితంతువులను రోడ్డు పాలు చేశారని విమర్శించారు. దీంతో చంద్రబాబు, టీడీపీ పై మచ్చ పడిందని తెలిపారు. వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేసేందుకు మా స్థాయిలో కృషి చేస్తామని చెప్పారు. చిన్న చిన్న మనస్పర్ధలతో ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తలను ఒకతాటిపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే కడుబండి, ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రకటించారు.

జగన్ ను ఎదుర్కొనే ధైర్యం లేక కూటమి కట్టిన చంద్రబాబు..

జగన్ ను ఎదుర్కొనే ధైర్యం లేక మళ్లీ టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమి కట్టాయని ఎమ్మెల్సీ కుంభా వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడు మొదటి నుంచి ఏదో ఒక పార్టీతో జతకట్టి ఎన్నికల్లో పోటీకి రావడమే గానీ.. ఒంటరిగా వచ్చే ధైర్యం లేదని ఎద్దేవాచేశారు. ప్రజలు అన్నీ ఆలోచిస్తున్నారన్నారు. బీజేపీ, జనసేన పార్టీల ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా టీడీపీ కోవర్టులని విమర్శించారు. ఒకసారి ఇదే కూటమి శత్రుబృందం, ఈసారి మరలా మిత్ర బృందం అని దుయ్యబట్టారు. రాబోయే 10 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ చదువుకున్న వారితో సంపద సృష్టించే స్థాయికి చేరుకుంటుందని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు అన్నారు.

పార్టీ గెలుపునకు విస్తృత పచారం: మాజీ ఎమ్మెల్యే హైమావతి

నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరిగి పార్టీ గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి అన్నారు. గత 5 సంవత్సరాలలో సీఎం జగనన్న అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మనకు పెద్ద బలం అని వ్యాఖ్యానించారు. వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడు బాబు మాట్లాడుతూ సామాన్య టిప్పర్ డ్రైవర్ కి వైఎస్సార్సీపీ టిక్కెట్ ఇస్తే అవహేళన చేసిన చంద్రబాబు నాయుడుకి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అత్యధిక స్కాముల్లో ఉన్న వారికి బీజేపీ, టీడీపీలు టిక్కెట్లు ఇవ్వడాన్ని ఎద్దేవాచేశారు. ఇక వృద్ధులు, వితంతువులను రోడ్ల మీదకు వచ్చేలా చేసి 30 మందిని బలి తీసుకున్న చంద్రబాబుకి ఘోర పరాజయం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జీసీసీ రాష్ట్ర చైర్మన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శోభ స్వాతిరాణి , జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర డైరెక్టర్లు రాంబాబు, సోమేశ్వరి, మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, నాయకులు షేక్ రెహ్మాన్, ముమ్ములూరి సత్యనారాయణ, సర్పంచులు యామినీదేవి, వెంకటరావు, పార్వతీ, భారతి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీఓ కే. నిశిల

విశాలాంధ్ర-వేపాడ: వేపాడ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె. నిశిల తెలిపారు. మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్) అధ్యక్షతన నిర్వహించబోయే ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలో గల 29 గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు హాజరవ్వాలని అలాగే ఆయా సాకల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు అవ్వాలని ఆమె కోరారు.

నారాయణ పబ్లిక్ స్కూల్లో బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజుల రేగ వద్ద ఉన్న నారాయణ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం బాబు జగ్జీవన్ జయంతి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ ఎం నారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హరిత విప్లవానికి ఆహార సమస్యలను ఎదురుకోవడానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం అని గుర్తించిన మహోన్నతమైన వ్యక్తి బాబు జగ్జీవన్ అన్నారు. అనంతరం జగ్జీవన్ పై విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు.

జేఎన్‌టియు జివి లో బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : స్థానిక జెఎన్‌టియు జివిలో శుక్రవారం బాబు జగ్జీవన్ 117వ జయంతి వేడుకలను యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా అణగారిన వర్గాన్ని అభ్యున్నతిలోనికి తీసుకువచ్చిన పోరాట యోధుడు బాబు జగ్జీవన్ అన్నారు. కేంద్రమంత్రిగా దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో రిజిస్టర్ ప్రొఫెసర్ డి. జయ సుమ, ప్రొఫెసర్ ఆర్ రాజేశ్వరరావు, ప్రొఫెసర్ కె బాబులు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపల్ ఆర్ గురునాథ, తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : సామాజిక సమానత్వం కోసం బాబూ జగజ్జీవన్ రాం అందించిన సేవలు అజరామరమని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు అన్నారు. శుక్రవారం జగజ్జీవన్ రాం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ మల్లయ్య నాయుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పాటుపడుతూనే అణగారిన వర్గాలను అభ్యున్నతి వైపు తీసుకెళ్లాలన్నా దృఢచిత్తంతో అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళను అధిగమించార న్నారు. ఉప ప్రధానిగా, అనేక కేంద్రమంత్రి పదవులను అలంకరించి ఆ పదవులకే వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. బాబూ జగజ్జీవన్ రాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, వివిధ విభాగాల అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన చూసి ఓటు వేయాలి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ పథకాలు, వాలంటరీ వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలన చూసి ఓటు వేసి తమను గెలిపించాలని డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. 48వ డివిజన్ గాజులరేగ ప్రాంతంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ముత్యాలమ్మ ఆలయం నుండి సాగిన ప్రచారంలో ఆయనకు జనం నీరాజనం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలతో ముంచెత్తారు. అనంతరం ఇంటింటికి వెళ్లిన ఆయన శాసనసభ్యుడిగా తనను, పార్లమెంట్ సభ్యులుగా బెల్లాన చంద్రశేఖర్ ను గెలిపించాలని కోరారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల పది నెలలుగా నగరంలో అభివృద్ధే ధ్యేయంగా తాము కృషి చేసామన్నారు. గాజులరేగ ప్రాంతంలో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొనేవారని దీంతో పైప్ లైన్లు వేయించి దాహార్తి సమస్యను పరిష్కరించామని చెప్పారు. అలాగే అర్బన్ హెల్త్ సెంటర్ ను నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు కృషి చేసామన్నారు. అనేక చోట్ల బోర్లను ఏర్పాటు చేసి నీటి కష్టాలను తీర్చామన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను కల్పించామని అందువల్లనే ప్రజల వద్దకు వెళ్లి ధైర్యంగా ఓట్లను అభ్యర్థిస్తున్నామని చెప్పారు. ఇదిలా ఉంటే గంజాయి నగరంగా తీర్చిదిద్దుతున్నామని తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షం నాయకుల తీరును చూసి సిగ్గుపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగుతుంటే తాము అభివృద్ధి పరంగా అన్ని అంశాలను పరిష్కరించినట్లు చెప్పారు. మరోసారి తనకు అవకాశం ఇస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేశామని, జేఎన్టీయూ కాలేజీని యూనివర్సిటీగా తీర్చిదిద్దామని, గవర్నమెంట్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యాపరంగా, వైద్యపరంగా అనేక అభివృద్ధి చర్యలకు కృషి చేశామన్నారు. నాడు నేడు కార్యక్రమాల ద్వారా సర్కారు పాఠశాలల రూపురేఖలను మార్చగలిగామని తెలిపారు. వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి అవినీతి రహితంగా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఒకటో తేదీ కల్లా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇంటికి వెళ్లి మరీ పింఛన్లు అందించే ఏర్పాట్లు చేశామని, దుర్బుద్ధితో చంద్రబాబు నాయుడు మంచి పనికి ఆటంకం కల్పించాడని అన్నారు. ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు అయ్యారని, ఇకపై చంద్రబాబు ఆటలు సాగవని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పీఠం ఎక్కిన వెంటనే వాలంటరీ వ్యవస్థ ద్వారా మరలా సంక్షేమ పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డివిజన్ కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, 50వ డివిజన్ కార్పొరేటర్ పట్టా ఆదిలక్ష్మి, మన్యాల కృష్ణ, జామాన శ్రీనివాసరావు, జమ్ము మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించిన.. ఆశయ సంస్థ

విశాలాంధ్ర-చీపురుపల్లి : జి.అగ్రహారం ప్రజా గ్రంధాలయం ఆవరణలో. ఆశయ యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయులు డోల నాగరాజు అయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986 పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్దుడు, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా సేవలు అందించారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ, గ్రంధాలయం పాఠకులు శేఖర్ పాల్గొన్నారు.